

# ఇద్దరు మిత్రులు

## కళ్యాణతేజ

పబ్లిక్‌గార్డెన్ చెట్లలోంచి సూర్యుడు మెల్లగా కిందికి దిగుతున్నాడు.

అదేవేళకు రోజూ శంకర్రావు ఆ గార్డెన్‌లో అడుగుపెడుతూ వుంటాడు. పగలంతా ఉద్యోగాన్వేషణ నిమిత్తం నగరమంతా తిరిగి తిరిగి, నిరాశతో నీరసించిపోయి, నుసిబొగ్గులా నిట్టూర్పులు విడుస్తూ అక్కడకు చేరుకొంటాడు – చల్లని గాలికోసం; జారిపోతున్న ఆశల్ని నిలబెట్టుకొనేందుకు; జీవితంలో సుఖమూ, సంతృప్తినీ పొందిన వాళ్లనుచూసి ఆనందించడానికి.

శంకర్రావు నిరుద్యోగి. బి.ఏ. ప్యాసైనాడు. టైపులో హయ్యర్ సర్టిఫికెట్ పుచ్చుకున్నాడు. అయితే షార్ట్‌హేండ్ జోలికి పోలేదు ఒక ఎల్‌డీసీ బావగారు రామ్‌నగర్‌లో అరవైరూపాయల గదిలో ఇద్దరు పిల్లలూ, భార్యతో కనాకష్టంగా వుంటూంటే అక్కడ మూడు మెతుకులు వేళగానివేళలో కొరికి, వీధి అరుగుమీద రాత్రుళ్లు కాలక్షేపంచేస్తూ వుంటున్నాడు. అతనికి తల్లీ దండ్రీ, అన్నా తమ్ముళ్లూ ఎవ్వరూలేరు. రెండేళ్ళ క్రితమే తల్లిపోయింది. బందరులో వారాలు చేసుకొని బి.ఏ దాకా చదివాడు. ఉద్యోగం చూపెట్టి ఎవ్వరూ పుణ్యంకట్టుకోలేదు. పెళ్ళిచేసుకుందామన్న ఆలోచనకూడా అతనికి ఏ రోజూ కలగలేదు. జీవితంలో ఆర్థికంగా స్థిరపడనివాళ్ళకు వివాహం మెడకు గుదిబండలాంటిదని భావించి, ఆ ఆలోచననే మనస్సులోకి ప్రవేశించనీయలేదు.

ఆధునిక సుఖాలపైనా, సౌకర్యాల పైనా శంకర్రావుకు మోజువుంది. ఆర్థిక మైన ఇబ్బందులు ఏమాత్రం లేకుండా ఆకలిని సునాయాసంగా తీర్చుకోగలిగిన సదుపాయాలుగల మానవుడు నిజమైన సుఖశాంతులతో జీవితంలో సంతృప్తిని పొందుతాడనే అభిప్రాయం గాఢంగా వుంది అతనికి. దారిద్ర్యమే అన్ని కష్టా లకూ మూలహేతువు అనీ, ఐశ్వర్యమే అన్ని సుఖాలకూ గీటురాయి అనీ అను కొంటూ వుంటాడు.

అట్లాంటి శంకర్రావు ఆ రోజుసాయం కాలం అయిదున్నర గంటల ప్రాంతంలో పబ్లిక్‌గార్డెన్‌లో అడుగుపెడుతూండగా, సెవెంటీ మోడల్ ఛెవర్‌లెట్ కారు నీరెం డలో మెరుపుతీగలాగ మెరుస్తూ పక్కగా దూసుకుపోయింది. ఆ కారుగలవాడి జీవితం గులాబీపూలబాట అని శంక ర్రావు అనుకొంటూ వుండగానే ఆ కారు పదిమీటర్ల దూరంలో సడన్‌గా ఆగింది. అందులోంచి ఇరవై ఎనిమిది సంవత్స రాల వయస్సులో వున్న ఓ వ్యక్తి, బిజి నెస్ ఎగ్జిక్యూటివ్ స్టైల్‌లో, సూటూ బూటూ టైతో దిగి, చిరునవ్వు వెన్నెల్ని వెదజల్లుతూ శంకర్రావు దగ్గరకు వచ్చాడు. అతగాడ్ని శంకర్రావు గుర్తు పట్టాడు. విజయకుమార్ ఇంటర్మీడి యట్‌లో క్లాస్‌మేట్. బెంచిమేట్. ఆప్త మిత్రుడు. ఇప్పుడు గొప్ప శ్రీమంతుడు. కొన్ని లక్షలకు అధికారి. రెండు మూడు లిమిటెడ్ కంపెనీలకు మేనేజింగ్ డైరెక్టరు. ఉద్యోగం నిమిత్తం విజయ్‌కుమార్ దగ్గరకు వెళదామనికూడా రెండుమూడు సార్లు అనుకున్నాడు. కాని అభిమానం శనిదేవతలా అడ్డొచ్చింది.

"వారేయ్ శంకరం!'' ఆప్యా యంగా కేకబెట్టాడు విజయ్‌కుమార్ పాతమిత్రుడ్ని చూసిన పరవశత్వంతో.

శంకర్రావు ఆనందంతో తబ్బిబ్బు అయినాడుగానీ, 'వారేయ్ విజయ్! నువ్వెట్రా!' అని చనువుగా అనలేక పోయాడు. ఆర్థికమైన హెచ్చుతగ్గులు గొంతుకు అడ్డుపడ్డాయి.

"ఓ! విజయ్..." అన్నాడు శంక ర్రావు మొహానికి చిరునవ్వు అంటించు కొని.

"గుర్తుపట్టలేదుట్రా!"

"పట్టాను. కాని 'కలా—నిజమా?' అనే భ్రాంతిలోపడ్డాను. ఎన్నాళ్ళకు కని పించావు? ఎలా వున్నావు?''

"నాకేం, బాగానే వున్నాను. నీ సంగతేచెప్పు. ఎలా వున్నావు? ఏంచేస్తు న్నావు? పెళ్ళి చేసుకున్నావా? పిల్లలా? ...రా. అలా గార్డెన్‌లో వచ్చిగడ్డిమీద కూర్చుందాం. కులాసాగా కబుర్లు చెప్పు కుందాం" అంటూ శంకర్రావును జబ్బ పట్టుకొని లాన్‌మీదకు తీసుకెళ్ళాడు విజయ్‌కుమార్.

తన ప్రస్తుత పరిస్థితినంతా నిర్మొహ

మాటంగా వివరించి, చివరకు ఇలా అన్నాడు శంకర్రావు.

"కొంతమంది పుట్టేటప్పుడే చేతిలో రేఖ వేసుకొని పుడతారు బ్రదర్. వాళ్ళ జీవితాలు వయస్సు పెరిగినకొద్దీ సాంఘికంగా, ఆర్థికంగా, అన్నివిధాలా అభివృద్ధిలోకి పోతూంటాయి, ఉదాహరణకు నీ జీవితాన్నే తీసుకో. ఇద్దరమూ ఇంటర్మీడియెట్ కలిసే చదువుకున్నాం. నువ్వు బి.కాం. చదివావు. నేను బి.ఏ. చదివాను. నీ అదృష్టం బావుండి, ఓ లక్షాధికారి కూతుర్ని పెళ్ళాడావు. దాంతో నీ బ్రతుకు గతుకులదారి వొదిలి, గ్లాసు రోడ్డున పడింది. అన్నివిధాలా సుఖంగా, సంతృప్తిగా, నిర్విచారంగా, హోదాగా బ్రతుకుతున్నావు బ్యాంకులో లక్షల బ్యాలెన్సు, లక్షరూపాయలు చేసే కారు, పెద్దభవంతీ వ్యాపారంమీద ఏటా కొన్నిలక్షల లాభాలూ, సంఘంలో గొప్ప పరపతీ- ఇంకా నీ బ్రతుక్కేం కావాలిరా? నీ బోటి అదృష్టవంతులూ, లక్ష్మీపుత్రులూ లక్షకు ఒక్కడున్నాడా- దేశంలో!"

తాపీగా త్రీ ఫైవ్స్ సిగిరెట్ వెలిగించి, మొహాన్ని గంభీరంగా మార్చి ఇలా అన్నాడు విజయ్‌కుమార్.

"ఒరేయ్ శంకరం! కొంతమంది బ్రతుకులు దూరపుకొండల్లా వుంటాయిరా. దూరంనుంచి చూసేవాళ్ళకు నున్నగా, మెరిసిపోతూ వుంటాయి. దగ్గరగా చూస్తేగానీ ఆ కొండల హెచ్చు తగ్గులూ, మెరకపల్లాలూ కనబడవు. నా బ్రతుకూ అంతే! లోకందృష్టిలో నా అంత ఆదృష్టవంతుడు లేడు. కాని నా దృష్టిలో నా అంత దురదృష్టవంతుడు లేడు ఐశ్వర్యం మనిషిని ఆకలి బాధనుంచి తప్పించవచ్చుగానీ జీవితానికి అవసరమైన సంతృప్తినీ, సుఖాన్నీ ప్రసాదించలేదు."

"ఈ మాటలకేం వొచ్చెలేవోయ్! భాగ్యవంతులుఅరిచే బీద అరుపులు ఇవి. బీదవాళ్ళు ఎక్కడ అసూయపడిపోతారోననీ, ఏం దిష్టి కొడతారోననీ- డబ్బుతో అన్నిసుఖాలూ పొందుతూన్న వాళ్ళు అలా అనడం పరిపాటి. నువ్వూ ఆ కోవకే చెందావంటే నాకు ఆశ్చర్యంగా వుందోయ్!"

విజయ్‌కుమార్ మొహంమీద హఠాత్తుగా మునిమాపునీడలు పర్చుకున్నాయి. భ్రుకుటి ముడిచి ఓ నిముషంపాటు తీవ్రంగా ఆలోచించాడు. మనస్సులో ఓ ఆలోచన తళుక్కున మెరిసింది.

"శంకరం!" అన్నాడు సీరియస్‌గా.

"ఊ!! చెప్పు!" అన్నాడు శంకరం తాపీగా.

"లోకంలో కొంతమంది తమ జీవితాలకు తామే పంజరాలను ఏర్పర్చుకుంటారుపంజరంలో ఉన్న చిలకకు తిండి లోటు వుండదు. డబ్బు బాధ ఉండదు. కాని జీవితానికి ముఖ్యమైన దేదో లోపిస్తుంది. బయటివారికి పంజరపు జీవితం

సుఖమైందిగా కనిపించవచ్చు. కాని పంజరంలో ఉన్నవాడికి ఆ బ్రతుకులో ఉన్న విసుగూ, రోతా, చైతన్యరాహిత్యమూ ప్రత్యక్షంగా అనుభవంలోకి వస్తాయి. ఈ సత్యాన్ని గ్రహించలేక చాలామంది ఐశ్వర్యమే అన్ని సుఖాలకూ మూల విరాట్టు అని భ్రమపడుతూ వుంటారు. నేను ఏంచెప్పినా నీకు కలరింగ్ ఇచ్చినట్లు వుంటుంది. అంచేత శంకరం! నేనొక ప్లాన్ వేస్తాను. నీ జీవిత పరిస్థితులూ, మనస్సూ, వాంఛలూ ఆలోచనలూ, ఆశయాలూ నేను పూర్తిగా అవగాహన చేసుకున్నాను. నీకు కడుపునిండా తిండికావాలి, అందమైన దుస్తులు కావాలి. ఉండటానికి దివ్యమైన భవనం కావాలి. వీటన్నిటినీ అందుబాటులో ఉంచుతాను. పది సంవత్సరాలపాటు ఎవ్వరితోనూ మాట్లాడకుండా ఏకాంతంగా ఉండగలవా?"

"ఉంచే!"

"ఉంచే, పదిసంవత్సరాలు గడిచిన మరునాడు అయిదులక్షల రూపాయలు నేను బహుమానంగా ఇస్తాను. ఆ తర్వాత నువ్వు పెళ్ళిచేసుకొని, సంసారసుఖాన్ని పొందవచ్చు. ఆడబ్బుకు నీ తెలివితేటల్ని జోడించి, మరింత పెంచుకోవచ్చు. రేపే బ్యాంకులో అయిదులక్షల రూపాయల్ని ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తాను. పదేళ్ళ తర్వాత ఆ డబ్బు నీ పరమవుతుంది. ఏమంటావ్?"


శంకరం శరీరమంతా ఒక్కుమ్మడిగా వేడెక్కింది- ఆనందపు టుత్సాహంతో.

"నిజమా?"

"అబద్ధం చెప్పి నిన్ను అందలం ఎక్కించాలనే దుర్బుద్ధి నాలో ఏం లేదోయ్! జీవితంలో డబ్బుకు మించిన విలువలు కొన్ని ఉన్నాయనీ, సర్వసుఖాలకూ డబ్బే ప్రధానం గాదనీ ప్రత్యక్షంగా తెలుపుడు చేయడానికి ఈ పథకాన్ని వేశాను. ఇందులో ఎన్ని లక్షలు నీకు ఖర్చుపెట్టినా నాకు చీమకుట్టినట్లుండదు. నువ్వు నా మిత్రుడివి. ఒక ఉద్దేశం కోసం, ఒక సత్యాన్వేషణకోసం ఒక పట్టుదలకోసం డబ్బు ఖర్చుచేయడంలో ఓ రకమైన ఆనందమూ, అనుభూతీ నాకు మిగులుతాయి. నీ కోసం అయిదు లక్షలు డిపాజిట్ చేసినా, ఈ పదేళ్ళూ పరిమితమైన సుఖాలకోసం నీకు ఎంత వెచ్చించినా—నా దగ్గరున్న సొమ్ము ఏమీ తరిగిపోదు. నా పథకం ప్రకారం పదేళ్లు నడుచుకోవడానికి నువ్వు మనస్ఫూర్తిగా ఒప్పుకొన్నట్లేనా?"

"సందేహమా?"

"అయితే కొన్ని షరతులు. ఆ షరతుల్ని నువ్వు తూ. చా. తప్పకుండా పాటించాలి. వాటిని పాటించకపోతే పదేళ్ళతర్వాత నువ్వు అయిదులక్షలకు అర్హుడవుకావు."




ఆ షరతులేమిటన్నట్టు మొహం ఎత్తి ఆదుర్దాగా చూశాడు శంకరం.

"ఈ పదేళ్ళ కాలంలోనూ నువ్వు ఎవ్వరితోనూ మాట్లాడకూడదు. చివరకు వంట మనిషితో కూడాను. ఆ భవనం వొదిలి బయటకు రాకూడదు, ఎట్టి పరిస్థితులలోనూ. ఈ పదేళ్లూ నీకు నువ్వే కాలక్షేపం చేయాలి."

షరతులన్నింటికీ ఒప్పుకొన్నట్లు, తూ.చా. పాటిస్తానన్నట్టూ శంకర్రావు తల ఆడించాడు. సంతృప్తిగా చిరునవ్వు నవ్వాడు విజయ్‌కుమార్. ఆ తర్వాత అయిదునిముషాల్లో మిత్రుడ్ని కారులో ఎక్కించుకొని, ఇంటికి తీసుకెళ్లాడు విజయ్‌కుమార్.

* * *

హైదరాబాద్‌కు పదిహేను కిలోమీటర్ల దూరంలో షంషాబాద్‌లో ద్రాక్ష తోటల పక్కన విజయ్‌కుమార్‌కు ఓ గెస్టుహౌస్ ఉంది. మరో ప్రపంచంతో ఆ ప్రదేశానికి సంబంధంలేదు. అయితే బాల్కనీలో నిలబడి సహజమైన ప్రకృతి సౌందర్యంలోని సొగసుల్ని కనుల పండువుగా తిలకించే అవకాశం ఉంది. శంకర్రావు మకాం అక్కడకు మార్చబడింది. అతనికి వండి పెట్టడానికి ఒక వంటమనిషిని ఏర్పాటుచేశాడు విజయ్ కుమార్. కాలక్షేపానికి ఒక రేడియో కూడా అమర్చాడు.

మంచి భోజనానికి ఎన్నాళ్ళుగానో మొహం వాచివున్న శంకర్రావు వారం రోజులపాటు తనకిష్టమైన పదార్థాలన్నీ చేయించుకొని సంతృప్తిగా తిన్నాడు. కోడి పలావ్, కోడి రోస్టు, కోడి కూర్మా, ఫిష్‌కట్‌లెట్, జింజిర్ ప్రాన్స్, షిన్‌బాద్, లివర్ ఇగురూ మొదలైనవన్నీ తిన్న మీదట అతనికి భోజనంమీద మొహం మొత్తింది. బాల్కనీలో పిచ్చిగా పదార్థ

చేయసాగాడు. రేడియోముందు కూర్చునే వాడు. ఏవేవో ఆలోచనలతో మన స్సంతా చిక్కుబడిన దారపు వుండలాగా కాజొచ్చింది. పదిహేనురోజులు గడిచే సరికి ఆ పంజరపు బ్రతుకు మీద జుగుప్స వేసింది శంకర్రావుకు. తర్వాత ఓ రోజు ఒక చీటీ వ్రాసి విజయ్ కుమార్‌కు పంపించాడు— చదువుకోవ టానికి ఏవైనా పుస్తకాలు పంపించమని అర్థిస్తూ.

ఆ అర్థింపును విజయ్‌కుమార్ సాను భూతితో మన్నించాడు బుక్‌షాపులన్నీ తిరిగి ఓ వందపుస్తకాలు కొని పంపిం చాడు. వాటిల్లో కథలూ, నవలలూ, వేదాంత గ్రంథాలూ, రాజకీయాలకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి. మూడు మాసాల్లో ఆ పుస్తకాలన్నీ చది వాడు శంకర్రావు. మళ్ళీ పుస్తకాలు పంపించమని మిత్రుడ్ని కోరాడు శంక ర్రావు. ఆ కోర్కెను మన్నించి కోరి నన్ని పుస్తకాలు పంపించాడు విజయ్ కుమార్.

పుస్తకం తర్వాత పుస్తకం చదువు తూనే ఉన్నాడు శంకర్రావు ఆ పుస్త కాల్లోని సారాన్ని వంటబట్టించుకుంటు న్నాడు. ఇంకా చదవాలనే కుతూహలం, ప్రేరణ, ఉత్సాహం అతనిలో రోజు రోజుకీ ఇనుమడించగా, పుస్తకాలు తెప్పించుకొంటూనే ఉన్నాడు. నిర్విరా మంగా చదువుతూనే ఉన్నాడు. మేధస్సు ఎంతో పెరుగుతూన్నది; విజ్ఞా నాన్ని జీర్ణించుకుంటున్నాడు, ప్రపంచం తీరు తెన్నుల్ని, మనుషుల మన స్తత్వాల్ని, జీవితానికి అర్థాన్ని, సంతృ ప్తినీ, సంపూర్ణతనూ, దేశ దేశాల్ని నడి పించే సాధనాల బలాన్నీ, సామాజిక, నైతిక విలువల్నీ ఆర్థిక సత్యాలనూ అవగాహన చేసుకొంటున్నాడు. మాన సికంగా తాను ఎంతో ఉన్నతంగా పెరిగినట్టు గ్రహించాడు పుస్తకాలతో కాలక్షేపం చేయటం వాస్తవంగా ఒక వరంగా భావించాడు. ఎవ్వరితో మాట్లా డక పోయినప్పటికీ, బయటి ప్రపం చాన్ని ప్రత్యక్షంగా చూడకపోయినప్ప టికీ, ఆత్మ ప్రపంచంలోనే విహరించడం తోనే శంకర్రావుకు కాలం వేగంగా కదిలిపోసాగింది.

ఆ విధంగా తొమ్మిది సంవత్సరాల పదకొండుమాసాల ముప్పైరోజులు గడి చాయి. రేపటితో గడువుకాలం పూర్తి అవుతుంది. పది సంవత్సరాలు నిండు తాయి

* * *


ఈ పదిసంవత్సరాల కాలంలో ఎన్నో మార్పులు జరిగినాయి. ముఖ్యంగా విజయ్‌కుమార్ ఆర్థికపరిస్థితుల్లో ఒడలు బళ్ళు అయిన పరిణామం సంభవించింది. వ్యాపారంలో అనేక రకాలుగా అతను దెబ్బతిన్నాడు. అతను మేనేజింగ్ డైర క్టరుగా ఉన్న తొమ్మిది కంపెనీలు మూత

బడినాయి. మిగతా కంపెనీలలో ఉన్న అతని వాటాలకు విలువలు విపరీతంగా పడిపోయినాయి. ఆదాయాలు గ్రహణం పట్టినట్టుకాగా, అప్పులు పాపంలాగా పెరిగిపోయినాయి. ఖర్చుల్ని, విలాసాల్ని హోదాను కాపాడుకోవటాన్ని తగ్గించు కోలేకపోవడంతో ఉన్న క్యాష్ అంతా కరిగిపోయింది. కుటుంబ ఆర్థికవ్యవస్థ మేడిపండువలె తయారైంది. పెక్కు ఆర్థిక ఇబ్బందులకు గురికాసాగాడు. బుర్రంతా ఆర్థికచిక్కుల పద్మవ్యూహం లాగా అయింది. ఆర్థిక పద్మవ్యూహం నుంచి బయటపడటానికి ఏకైకమార్గం- శంకర్రావుకోసం బ్యాంకులో డిపాజిట్ చేసిన అయిదులక్షల రూపాయలూ, దాని మీద వచ్చే వడ్డీయేనని విజయ్‌కుమార్‌కు కారుచీకట్లో కాంతిరేఖగా తోచింది.

—ఆ డబ్బును తాను పొందగలిగితే ప్రస్తుతం తన చుట్టూవున్న ఆర్థిక ప్రమాదాలనుంచి కొంతమట్టుకు బయటపడొచ్చు. ఆ డబ్బును తాను పొందడమెలా? ఒక్కరాత్రే గడువుఉంది. తెల్లారితే పదిసంవత్సరాల కాలం పూర్తి అవుతుంది. శంకర్రావు పందెంలో నెగ్గుతాడు. డిపాజిట్‌చేసిన మొత్తమూ, దానిమీద పదేళ్ళనుంచీ వచ్చిన వడ్డీసొమ్మూ శంకర్రావుకు దక్కుతాయి. తాను బీదవాడు అయిపోతాడు. బీదరికపు నరకాన్ని తానూ, తన కుటుంబసభ్యులూ జీవితాంతమూ అనుభవించాలి. తన పరిస్థితి ఇంత దారుణమైన దుస్థితికి దిగజారుతుందని తాను కలలో కూడా అనుకోలేదు. ఒకప్పుడు అన్ని ఐశ్వర్యాలనూ, భోగాలనూ, ఉన్నతసమాజంలోని సుఖాలనూ అనుభవించిన తాను – ఇప్పుడు పేదరికంతో ప్రపంచానికి మొహాన్ని చూపించలేడు. అంచేత...అంచేత...ఈ రాత్రికి రాత్రి శంకర్రావును మటుమాయం చేయాలి అతన్ని హత్య చేయిస్తే-అతని పేర డిపాజిట్‌లోఉన్న డబ్బంతా తనకే చెందుతుంది. ఈ పరిస్థితుల్లో తన కర్తవ్యం శంకర్రావును హత్య చేయించడమే!...ఆ సాయంత్రం విజయ్‌కుమార్ గాఢంగా ఆ నిర్ణయానికి వచ్చాడు. అతని మనస్సు హంతకుని మనస్సువలె మారిపోయింది. మానవత్వం స్థానంలో ఆర్థికావశ్యకతల శక్తి ఆక్రమించింది.

వెంటనే విజయ్‌కుమార్ రౌడీరంగన్నను సంప్రదించాడు. షంషాబాద్‌లో తన గెస్టుహౌస్‌లోవున్న శంకర్రావును తెల్లవారేపాటికి హత్యచేసి, ఆనవాళ్లు లేకుండా చేయటం; మూడువేల రూపాయల బహుమానాన్ని పొందటం!— అదీ అగ్రిమెంట్. రౌడీరంగన్న ఆ కిరాతకాన్ని రెండోకంటివాడికి తెలీకుండా చేయడానికి ఎగిరి గంతేసి ఒప్పుకున్నాడు. అడ్వాన్సుగా వెయ్యి రూపాయలు ఇచ్చాడు విజయ్‌కుమార్.

ఓ అరబాటిల్ విస్కీపట్టించి, కుతికెమీద కోడికూర తిని, రాత్రి పదకొండు



పోలికలు

గంటలకు పదునుపెట్టిన కత్తిని పుచ్చుకొని శంకర్రావు ఉన్న గెస్టుహౌస్‌కు వెళ్ళాడు రౌడీరంగన్న.


ఏం జరుగుతుందో, ఏమిటో అనుకుంటూ విజయ్‌కుమార్ మునుగు తన్ని పెట్టుకొని ఇంట్లో పడుకున్నాడు నిముషాల్ని లెక్కిస్తూ. పాపపుటాలోచన తనది-దాన్ని ఆచరణలో పెట్టే పాపం రంగన్నది!

అంతా చీకటి. ఆ చీకట్లో భూతంలా కనిపించింది ఆ గెస్టుహౌస్ రంగన్నకు. ప్రహరీగోడ దూకి లోపలకు ప్రవేశించాడు. వాటర్‌పైప్ మీదగా పైకి బాల్కనీలోకి వెళ్ళాడు. ఒక్కగదిలో మాత్రం లైటు వెలుగుతూన్నది. అది శంకర్రావు పడకగది.

అంతా నిశ్శబ్దం.

శంకర్రావు పడకగది తలుపు వోరగా తెరిచివుంది. మెల్లగా లోపలకు ప్రవేశించాడు రంగన్న. ఓ మూల టేబుల్‌మీద లైటు వెలుగుతోంది. ఆ టేబుల్ ఎదురుగా వున్న కుర్చీమీద శంకర్రావు కూర్చుని, రెండుచేతుల్నీ టేబుల్‌కు ఆనించి, మెడను టేబుల్‌మీద వాల్చి నిద్రబోతున్నాడు. చప్పుడుకాకుండా రంగన్న అతని వద్దకు వెళ్ళి, వెనగ్గా నిలబడ్డాడు. గుండెను రాయి చేసుకున్నాడు. బొడ్లోంచి కత్తి లాగాడు. వెన్నుమీద ఒక్కపోటు పొడవటానికి సిద్ధపడ్డాడు. కత్తి పైకి ఎత్తాడు.

-అంతలోనే హఠాత్తుగా టేబుల్‌మీద వ్రాసిఉన్న ఓ ఉత్తరం రంగన్న కంట బడింది. అందులో ఏం వ్రాసిఉందోనన్న కుతూహలం అతని నిషామనస్సుకు తట్టింది. ఎత్తిన కత్తిని అలా చేత్తోనే పట్టుకొని ఆ ఉత్తరాన్ని కూడుకొంటూ చదవసాగాడు!



పోలికలు

గంటలకు పదును పెట్టిన కత్తిని పుచ్చుకొని శంకర్రావు ఉన్న గెస్టుహౌస్‌కు వెళ్ళాడు రౌడీరంగన్న.


ఏం జరుగుతుందో, ఏమిటో అనుకుంటూ విజయ్‌కుమార్ ముసుగు తన్ని పెట్టుకొని ఇంట్లో పడుకున్నాడు నిముషాల్ని లెక్కిస్తూ. పాపపుటాలోచన తనది-దాన్ని ఆచరణలో పెట్టే పాపం రంగన్నది!

అంతా చీకటి. ఆ చీకట్లో భూతంలా కనిపించింది ఆ గెస్టుహౌస్ రంగన్నకు. ప్రహారీగోడ దూకి లోపలకు ప్రవేశించాడు. వాటర్ పైప్ మీదగా పైకి బాల్కనీలోకి వెళ్ళాడు. ఒక్కగదిలో మాత్రం లైటు వెలుగుతూన్నది. అది శంకర్రావు పడకగది.

అంతా నిశ్శబ్దం.

శంకర్రావు పడకగది తలుపు ఓరగా తెరిచివుంది. మెల్లగా లోపలకు ప్రవేశించాడు రంగన్న. ఓ మూల టేబుల్ మీద లైటు వెలుగుతోంది. ఆ టేబుల్ ఎదురుగా వున్న కుర్చీమీద శంకర్రావు కూర్చుని, రెండుచేతుల్నీ టేబుల్‌కు ఆనించి, మెడను టేబుల్‌మీద వాల్చి నిద్రబోతున్నాడు. చప్పుడుకాకుండా రంగన్న అతని వద్దకు వెళ్ళి, వెనగ్గా నిలబడ్డాడు. గుండెను రాయి చేసుకున్నాడు. బొడ్లోంచి కత్తి లాగాడు. వెన్నుమీద ఒక్కపోటు పొడవటానికి సిద్ధపడ్డాడు. కత్తి పైకి ఎత్తాడు.

-అంతలోనే హఠాత్తుగా టేబుల్‌మీద వ్రాసిఉన్న ఓ ఉత్తరం రంగన్న కంట బడింది. అందులో ఏం వ్రాసిఉందోనన్న కుతూహలం అతని నిషామనస్సుకు తట్టింది. ఎత్తిన కత్తిని అలా చేత్తోనే పట్టుకొని ఆ ఉత్తరాన్ని కూడుకొంటూ చదవసాగాడు!



## పోలికలు

ప్రియమైన, పూజ్యులైన విజయ్ కుమార్ కు,

తెల్లారితే గడువుకాలం అయిపోతుంది. ఈ పరీక్షలో నేనే నెగ్గాను. అయితే నా మనోదృష్టిలో—నువ్వు పరాజయం పొందలేదు. ఈపదేళ్ళూ ఈ బందిఖానాలో ఉండి నేను మానసికంగా ఎంతో ఎదిగినాను. ఈ శిక్షను నువ్వు నాకు విధించి, విజ్ఞానభిక్ష ప్రసాదించావు. ఎన్నోవందల పుస్తకాలు చదివే అవకాశాన్ని కలిగించావు. ఎంతో విజ్ఞానాన్ని జీర్ణించుకున్నాను. ఒకరకంగా నా మనస్సు పరిణతి పొందింది. బయటి ప్రపంచంలో ఉంటే నేను మానసికంగా, వైజ్ఞానికంగా ఇంత పరిపూర్ణత్వాన్ని పొంది ఉండేవాడ్ని కాదు. అందుకు నీకు నేను జీవితాంతమూ కృతజ్ఞుడిగా ఉంటాను.

నువ్వు నా పేరున బ్యాంకులో డిపాజిట్ చేసిన అయిదులక్షల రూపాయలకూ దానిమీద వచ్చే వడ్డీకి తెల్లారితే నేను అర్హుణ్ణి. కాని ఆ డబ్బు నా కక్కర్లేదు. దాన్ని నువ్వే తీసుకో. అందుకోసం నా అంగీకార పత్రాన్ని ఈ లేఖతోపాటు జతపరుస్తున్నాను. ఇంత విజ్ఞానాన్ని పొందినాక ఆ డబ్బుతో కులాసాగా జీవించడం నా అభిమతంకాదు. నా ఆత్మ నిర్దేశానికి అది వ్యతిరేకం. కాబట్టి తెల్లవారేపాటికి నేను ఈ గెస్టుహౌస్ వొదిలి వెళ్ళిపోతున్నాను. నేను సేకరించిన విజ్ఞానమే నా జీవితానికి స్వతంత్రమైన జీవికను చూపుతుందనే విశ్వాసం నాకు ప్రగాఢంగా ఉంది. నాకు జీవితంలో నువ్వు చూపెట్టిన వెలుగుకు ఆజన్మాంతమూ కృతజ్ఞుడ్ని.

మిత్రుడు, శంకర్రావు.